ప్రతి అక్షరం ప్రజాహితం
RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com
నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260

సంపుటి - 02 సంచిక - 37 పేజీలు - 04 వెల - 04/- శనివారం 9 నవంబర్ 2024

# జిల్లా యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ

## దళిత ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు సమావేశం .. కీలక ప్రకటన

**ఎస్సీ వర్గీకరణ అమలుపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం**

**అధ్యయనానికి త్వరలో కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వెల్లడి**

**జిల్లా యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పిన సీఎం**



అమరావతి నవంబర్ 8 ఆంధ్ర ప్రగతి : కూటమి పార్టీ దళిత ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం సచివాలయంలో సమావేశమయ్యారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై ఎమ్మెల్యేలతో చంద్రబాబు చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ అమలుపై కీలక నిర్ణయాన్ని తెలియజేశారు. ఎస్సీ జనాభా దామాషా ప్రకారం జిల్లా యూనిట్ గా వర్గీకరణ అమలు చేయనున్నట్లు ప్రకటించారు. అధ్యయనానికి త్వరలో కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.
ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదలలో జాప్యం లేకుండా నెల రోజుల్లోనే నివేదిక అందేలా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. వర్గీకరణ అమలు ద్వారా దళితుల్లోని ఉప కులాలందరికీ సమాన అవకాశాలు కల్పించి వారికి ఊతం ఇచ్చేలా పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు పలు సూచనలు చేయగా, వాటిపై సీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఇటీవల సుప్రీం కోర్టు తీర్పుతో పాటు ఎన్నికల్లో హామీ కూడా ఇచ్చామని, టీడీపీయే మొదటి నుంచి దళితులకు అండగా ఉందని సీఎం అన్నారు. **మిగతాది 2లో...**

## జగన్ పిటిషన్ పై ఎన్సీఎల్టీలో

# విచారణ వాయిదా

**తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలను ప్రతివాదులుగా పేర్కొంటూ జగన్ పిటిషన్**

**తనకు తెలియకుండా షేర్లు బదిలీ చేసుకున్నారని ఆరోపణ**

**షేర్లు యథావిధిగా కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి**

**కౌంటర్ దాఖలుకు సమయం కోరిన విజయమ్మ, షర్మిల తరపు న్యాయవాది**




# ప్రతీ ధాన్యం గింజ కొంటాం

**రైతులకు మంత్రి అచ్చెన్న భరోసా**

**17 నుంచి దాన్య సేకరణ**

**అన్ని జిల్లాల్లో వడ్ల కొనుగోళ్ల కేంద్రాలు**




శ్రీకాకుళం,నవంబర్ 8 ఆంధ్ర ప్రగతి :
శ్రీకాకుళం జిల్లాలో ఈనెల 17వ తేదీ నుండి రైతులు పండించే ధాన్యాన్ని సేకరిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శాసన సభ్యులతో కలసి శుక్రవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% రానున్న మూడు, నాలుగు నెలలు ఛాలెంజ్ గా తీసుకొని ప్రతీ ధాన్యం గింజ రైతుల నుండి కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ధాన్య సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు.ధాన్యం సేకరణ ఒక పద్ధతి, విధానంలో సేకరించాలన్నారు. ఒరిస్సా నుండి ధాన్యం రాకుండా నివారించాలని ఆదేశించారు. గత ఐదు సంవత్సరాలుగా ధాన్యం సేకరణ సక్రమంగా జరగలేదన్నారు. జిల్లాలో కొన్ని రైస్ మిల్లులను పక్కన పెట్టేవారని, అలాంటి వాటికి తావులేకుండా చూడాలని ఆదేశించారు. ప్రైవేటు ఆర్గనైజేషన్ వారు కొనుగోలు చేస్తే అలాంటి వారు గతంలో వారు ఏ విధంగా సేకరించింది పరిశీలించాలన్నారు. మార్కెటింగ్, పీఏసీఎస్ లు, స్వయం సహాయక సంఘాల ద్వారా సేకరణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. **మిగతాది 2లో...**

## అసెంబ్లీకి వెళ్లని వారు

# రాజీనామా చేయండి

**జగన్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన షర్మిల**

**ప్రజలు ఎన్నుకున్నది అసెంబ్లీకి వెళ్లడానికే అని స్పష్టీకరణ**




మచిలీపట్నం,నవంబర్ 8 ఆంధ్ర ప్రగతి :
అసెంబ్లీకి వెళ్లనివారు ఎవరైనా రాజీనామా చేయాల్సిందేనని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. జగన్ అయినా, వైకాపా ఎమ్మెల్యేలైనా రాజీనామా చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. ఎమ్మెల్యేలుగా గెలిచాక అసెంబ్లీకి వెళ్లమంటే కుదరదని అన్నారు. ప్రజలు ఎన్నుకున్నది అసెంబ్లీకి వెళ్లాలని కానీ, ఇంట్లో కూర్చోవడానికి కాదన్నారు. ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదని వైకాపా అధినేత జగన్ ప్రకటించడంపై షర్మిల తీవ్రంగా స్పందించారు. **మిగతాది 2లో...**

# రేపటి నుంచి తీర్పులు ఇవ్వలేనన్నది వాస్తవం!

**: వీడ్కోలు సందర్భంగా సీజేఐ చంద్రచూడ్**

**చంద్రచూడ్‌కు ఈరోజే చివరి పనిదినం**

**ఘనంగా వీడ్కోలు పలికిన సుప్రీం ధర్మాసనం**




## శ్రీశైలం - విజయవాడ మధ్య

# సీ ప్లేన్ ట్రయిల్ రన్ సక్సెస్

**చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభం కానున్న సర్వీస్ లు**



అమరావతి నవంబర్ 8 ఆంధ్ర ప్రగతి : ఏపీలో తొలిసారిగా సీ ప్లేన్ సర్వీస్ లు ప్రారంభం కానున్నాయి.. విజయవాడ నుంచి శ్రీశైలంకు ఈ సర్వీస్ లు నడవనున్నాయి.. డీ హవిల్లాండ్ ఎయిర్‌క్రాఫ్ట్ సంస్థ రూపొందించిన 14 సీట్ల సీ ప్లేన్‌ను సర్వీస్ లు సీఎం చంద్రబాబు రేపు శ్రీశైలంలో లాంచనంగా ప్రారంభించనున్నారు.. ఈ నేపథ్యంలో నేడు విజయవాడ పున్నమి ఘాట్? నుంచి శ్రీశైలం జలాశయానికి సీప్లేన్ విమానం ట్రైల్ రన్ నిర్వహించారు. విమానం సక్సెస్ ఫుల్ గా ల్యాండైంది. అనంతరం శ్రీశైలం టూరిజం బోటింగ్ జట్టి వద్దకు సీ ప్లేన్ చేరుకుంది. ఎస్డీఆర్ఎఫ్, పోలీసు, టూరిజం, ఎయిర్ ఫోర్స్ అధికారుల సమక్షంలో ట్రయల్ రన్ నిర్వహించారు. **మిగతాది 2లో...**

## జమ్మూకశ్మీర్‌లో

# ఉగ్రవాదుల ఘాతుకం..

**విలేజ్ డిఫెన్స్ గార్డులను కిడ్నాప్ చేసి హత్య**

**కిష్త్వర్ జిల్లాలో విలేజ్ గార్డుల కిడ్నాప్**

**ఆ వెంటనే కాల్చి చంపిన వైనం**

**వారిని చంపింది తామేనని ప్రకటించిన 'కశ్మీర్ టైగర్స్'**



న్యూఢిల్లీ, నవంబర్ 8 ఆంధ్ర ప్రగతి :
జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోమారు తెగబడ్డారు. కిష్త్వర్ జిల్లాలో ఇద్దరు విలేజ్ డిఫెన్స్ గార్డులను కిడ్నాప్ చేసిన ఉగ్రవాదులు అనంతరం వారిని కాల్చి చంపారు. అధ్వారీలోని ముంజ్లా ధర్ అడవీ ప్రాంతంలో నజీర్ అహ్మద్, కుల్దీప్ కుమార్‌ను నిన్న కిడ్నాప్ చేసిన ముష్కరులు వారిని కాల్చి చంపారు. ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు గాలిస్తున్నాయి. శ్రీనగర్ సండే మార్కెట్‌లో ఆదివారం గ్రనేడ్ దాడిలో 12 మంది గాయపడిన తర్వాత, తాజాగా ఈ ఘటన జరిగింది. విలేజ్ డిఫెన్స్ గార్డులను కిడ్నాప్ చేసి, హత్య చేసింది తామేనని జైషే-ఈ-మహమ్మద్ అనుబంధ సంస్థ కశ్మీర్ టైగర్స్ ప్రకటించింది. కళ్లకు గంతలతో ఉన్న మృతదేహాల ఫొటోలను విడుదల చేసింది. ఈ ఘాతుకాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, కాంగ్రెస్, బీజేపీ ఎమ్మెల్యేలు తీవ్రంగా ఖండించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక


## జగన్ పిటిషన్ పై ఎన్సీఎల్టీలో విచారణ వాయిదా

అమరావతి నవంబర్ 8 ఆంధ్ర ప్రగతి :
వైసీపీ అధినేత జగన్ తమ కుటుంబ ఆస్తుల వ్యవహారంలో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్సీఎల్టీ) లో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. ఈ పిటిషన్ లో ఆయన తన తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలను ప్రతివాదులుగా పేర్కొనడం సంచలనం సృష్టించింది. తనకు సమాచారం అందించకుండా తల్లి, సోదరి షేర్లు బదిలీ చేసుకున్నారని జగన్ తన పిటిషన్ లో ఆరోపించారు. షేర్ల బదిలీ ఫారాలు సమర్పించకుండానే తమ పేరిట మార్చుకున్నారని వివరించారు. జగన్, వైఎస్ భారతి, క్లాసిక్ రియాలిటీ పేరిట షేర్లు కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని తన పిటిషన్ లో కోరారు. 51.01 శాతం షేర్లు యథావిధిగా కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.తాజాగా, ఎన్సీఎల్టీ ఈ పిటిషన్ పై నేడు విచారణ చేపట్టింది. వాదనల సందర్భంగా... కౌంటర్ దాఖలు చేసేందుకు కొంత సమయం కావాలని విజయమ్మ, షర్మిల తరఫు న్యాయవాది ఎన్సీఎల్టీని కోరారు. అనంతరం, ఎన్సీఎల్టీ విచారణను డిసెంబరు 13కు వాయిదా వేసింది.

## జిల్లా యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ

(మొదటి పేజీ తరువాయి)
దళితుల అభివృద్ధికి అన్ని రకాలుగా తోడ్పాటు అందిద్దామని పేర్కొన్నారు. ఇటీవల ఎన్నికల్లో 29 ఎస్సీ శాసనసభ నియోజకవర్గాల సీట్లకు గానూ 27 స్థానాల్లో కూటమి అభ్యర్థులను ప్రజలు గెలిపించారని, వారి నమ్మకాన్ని నిజం చేస్తామని తెలిపారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా ఉంటారా.. మరింత కాలం ఎమ్మెల్యేగా ఉంటారా? అనే విషయం మీ చేతుల్లో కూడా ఉందంటూ సీఎం చలోక్తి విసిరారు. దళితుల అభివృద్ధి, సంక్షేమం అమలుపై ఎప్పటికప్పుడు చర్చించేందుకు తరచు దళిత ఎమ్మెల్యేలతో సమావేశం కావాలని ఈ సందర్భంగా సీఎం నిర్ణయించారు.

## ప్రజాస్వామ్యం గురించి జగన్ చిలకపలుకులు

### మండిపడ్డ మంత్రి కొలుసు పార్థసారథి




అమరావతి నవంబర్ 8 ఆంధ్ర ప్రగతి :
అప్రజాస్వామిక ప్రభుత్వం నడిపిన వాడు ప్రజాస్వామ్య విలువలు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యలు చేశారు. తల్లీ, చెల్లిని నీచంగా విమర్శించినా ప్రభుత్వం చూస్తూ ఊరుకోవాలని జగన్ చెప్తున్నారా అంటూ మండిపడ్డారు. మహిళల్ని అసభ్యంగా కించపరిచే వారిని సమర్థించి మద్దతిస్తానని జగన్ చెప్తున్నారా అని నిలదీవారు. సొంత తల్లీ చెల్లిపై వచ్చే విమర్శల్ని కూడా జగన్ ఎందుకు నోరు మెదపట్లేదని అడిగారు. కూటమి ప్రభుత్వంలో ఏ అధికారికి సప్తసముద్రాల అవతల దాక్కోవాల్సిన పరిస్థితి రాదన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తాననుకోవటం జగన్ అవివేకమన్నారు. పోలీసు వ్యవస్థను అడ్డంపెట్టుకుని జగన్ సాగించిన అరాచకం దేశమంతా చూసిందన్నారు. ప్రతిపక్షాలను హింసించటానికే జగన్ సీఐడీని వాడుకున్నారని ఆరోపించారు. సొంత పార్టీ ఎంపీని క్రూరంగా హింసించడం దేశంలో ఎక్కడా జరగలేదన్నారు. తప్పు చేసిన నేతల్ని మందలించక పోగా సమర్థించడం జగన్ కే చెల్లింది అంటూ మంత్రి పార్థసారథి వ్యాఖ్యలు చేశారు.

## నోటీసుల వెనుక రాజకీయ కోణం

### -తమ్ముడి భార్యకు నోటీసులపై స్పందించిన కేతిరెడ్డి



అమరావతి నవంబర్ 8 ఆంధ్ర ప్రగతి :
చెరువు భూములు కబ్జా చేశారని తన తమ్ముడి భార్యకు నోటీసులు ఇవ్వడంపై ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి స్పందించారు. తనకు ఇచ్చిన నోటీసుల వెనుక రాజకీయ కోణం ఉందని ఆయన ఆరోపించారు. చెరువు భూములు కబ్జా చేశారని వచ్చిన ఆరోపణలపైనే గతంలోనే కోర్టుకు వెళ్లానని తెలిపారు. దీనికి సంబంధించిన కేసు కోర్టులో ఉన్నప్పటికీ అధికారంలో ఉన్నవారు నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ విషయంలో కంటెంట్ ఆఫ్ కోర్టు కింద కేసు వేస్తానని హెచ్చరించారు. తన భూముల విషయంలో చాలా క్లియర్‌గా ఉన్నానని తెలిపారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ధర్మవరం రెవెన్యూ గ్రామ పరిధిలోని 904, 905, 908, 909 సర్వే నంబర్లలో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తమ్ముడు (వెంకటకృష్ణారెడ్డి) భార్య వసుమతి పేరుతో రైతుల నుంచి 25 ఎకరాలు కొనుగోలు చేసినట్లు రికార్డుల్లో ఉంది. అయితే వీటికి ఆనుకుని 908, 909, 910, 616-1 సర్వే నంబర్లలో ఉన్న చెరువు స్థలం 20 ఎకరాల వరకు ఆక్రమించి కలిపేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మొత్తం 45 ఎకరాల్లో పలు రకాల పండ్ల తోటలు సాగుచేశారు. ఇందులోనే లగ్జరీ ఫామ్‌హౌజ్, రేసింగ్ ట్రాక్ నిర్మించారు. దీంతో 20 ఎకరాల చెరువు భూమిని కబ్జా చేశారనే ఆరోపణలపై వసుమతికి నీటిపారుదల శాఖ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఏడు రోజుల్లోగా కబ్జా చేసిన స్థలాలను ఖాళీ చేయకపోతే అందులో ఉన్న నిర్మాణాలు, చెట్లు, పంటలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. 2023 ఏప్రిల్‌లో టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పాదయాత్ర సందర్భంగా ధర్మవరం చెరువు కబ్జాపై ఆయన ఆరోపణలు చేశారు. వాటిని నిరూపించుకోవాలంటూ కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డికి సవాలు విసిరారు. ఆ మరుసటి రోజే చెరువు కబ్జాకు సంబంధించిన ఆధారాలను నారా లోకేశ్ విడుదల చేశారు. అధికారంలోకి రాగానే కేతిరెడ్డి కబ్జాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందులో భాగంగానే చర్యలకు ఉపక్రమించినట్లు సమాచారం.

## శ్రీశైలం - విజయవాడ మధ్య సీ ప్లేన్ ట్రయిల్ రన్ సక్సెస్



(మొదటి పేజీ తరువాయి)
సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో శ్రీశైలం రిజర్వాయర్ చుట్టే భారీ పోలీస్?భద్రత ఏర్పాటు చేశారు. శ్రీశైలం అడవుల్లో గ్రేహౌండ్స్ బలగాలు జల్లెడ పట్టాయి. శ్రీశైలం రిజర్వాయర్? లో ఎన్డీఆర్?ఎఫ్? బృందాలు, పోలీసు బలగాలు హై స్పీడ్ ఇంజన్ బోట్లతో రెస్క్యూ టీమ్ అప్రమత్తమైంది. సీఎం శ్రీశైలం పర్యటన నేపథ్యంలో భారీ పోలీసు బలగాలు తనిఖీలు నిర్వహించారు. డాగ్ స్క్వాడ్ .. బాంబు స్క్వాడ్ బృందాలు శ్రీశైలానికి చేరుకున్నాయి. సీఎం పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా , సీఎం కార్యక్రమాల కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు జెసి విష్ణు చరణ్, ఏఎసెల్ బృంద అధికారులు పర్యవేక్షించారు.

## అసెంబ్లీకి వెళ్లని వారు రాజీనామా చేయండి

(మొదటి పేజీ తరువాయి)
మచిలీపట్నంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకపోతే పదవుల్లో ఉండటం ఎందుకని ప్రశ్నించారు. తమ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకుంటే అసెంబ్లీకి వెళ్లి ఏం మాట్లాడగలం అని జగన్ మాట్లాడిన విషయం తెలిసిందే. అసెంబ్లీకి వెళ్లకపోయినా.. రాష్ట్ర ప్రభుత్వాన్ని మీడియా సమావేశాల ద్వారా ప్రశ్నిస్తూనే ఉంటామని చెప్పారు. ఈ విషయంలో జగన్ తీరును షర్మిల తీవ్రంగా పరిగణించారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకూడదని వైఎస్ఆర్‌సీపీ చీఫ్ జగన్ తీసుకున్న నిర్ణయంపై షర్మిల విమర్శలు గుప్పించారు. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేని వారు రాజీనామా చేయాలన్నారు. జగన్ అయినా ఎమ్మెల్యేలు అయినా అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని ఆ హోదా లేకపోవడం వల్ల మాట్లాడేందుకు మైక్ ఇవ్వరని వైసీపీ చీఫ్ జగన్ అంటున్నారు. అందు వల్ల అసెంబ్లీకి వెళ్లినా ప్రయోజనం ఉండదని అందుకే తాము వెళ్లబోవడం లేదన్నారు. మీడియానే మాకు స్పీకర్ అని.. మీడియా ముదే తాము తమ వాదన




వినిపిస్తామని జగన్ స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నంత సేపు తాము తమ వాదన మీడియా ముందు వినిపిస్తామని ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. ఈ కారణంగా ఆయనను ప్రధాన ప్రతిపక్ష నేతగా అర్హత సాధించలేదు. సంప్రదాయంగా పది శాతం అసెంబ్లీ సీట్లను గెల్చుకున్న వారికి ప్రధాన ప్రతిపక్ష నేత హోదా ఇస్తారు. రెండు కన్నా ఎక్కువ పార్టీలు అలా గెల్చుకుని ఉంటే ఎక్కువ సీట్లు గెల్చుకున్న వారికి ఇస్తారు. వైసీపీకి పది శాతం అసెంబ్లీ సీట్లు రాకపోవడంతో ప్రధాన ప్రతిపక్ష నేత హోదా సాంకేతికరంగా రాలేదు. అయితే స్పీకర్ విచక్షణాధికారం ప్రకారం ఇవ్వొచ్చు. కానీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఈ లోపు వైఎస్ జగన్ తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వడం లేదని హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశారు. దానిపై విచారణ వాయిదా పడింది. మాములుగా అయితే ఆయన వైసీపీ పక్ష నేత జగనేనని ఆయన ప్రతిపక్ష పార్టీనే కాబట్టి ప్రతిపక్ష నేతేనని కాదని ఎవరూ అనడం లేదని అంటున్నారు. అసెంబ్లీలో ఎన్డీఏ కూటమితో పాటు ఒక్క వైసీపీ మాత్రమే ఉంది. అందుకే మాట్లాడేందుకు సమయం వస్తుందని జగన్ అసెంబ్లీకి రావాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు కూడా ఆహ్వానిస్తున్నారు. కానీ గత అసెంబ్లీలో జరిగిన పరిణామాలను బట్టి అసెంబ్లీకి హాజరైతే తమనూ అవమానిస్తారని వైసీపీ ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. జగన్ హాజరు కాకపోతే ఎమ్మెల్యేలను అయినా పంపితే ప్రజాస్వామ్యాన్ని గౌరవించినట్లు ఉంటుందని కొంత మంది వాదిస్తున్నారు. కానీ జగన మాత్రం.. అసెంబ్లీకి హాజరయ్యేది లేదని చెబుతున్నారు. బహుశా.. ఐదేళ్ల పాటు వారు హాజరు కాకపోతే.. నిబంధనల ప్రకారం వరుసగా మూడు సెషన్లకు హాజరు కాకపోతే అనర్హతా వేటు వేసే అధికారం స్పీకర్ కు ఉంటుంది.

## ప్రతీ ధాన్యం గింజ కొంటాం

(మొదటి పేజీ తరువాయి)
ధాన్యం సేకరణ కేంద్రాలు ఎన్ని ఉండాలో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం సేకరణ అస్తవ్యస్తంగా ఉండకూడదని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు నిబంధనలు ఎలాంటి నియమ, నిబంధనలు ఉండవన్నారు. రైతులు ఎక్కడ కావాలంటే అక్కడ విక్రయాలు చేసుకోవచ్చని వెల్లడించారు. గత ఐదు సంవత్సరాలుగా ఏ రైస్ మిల్లు ఎంత ధాన్యాన్ని సేకరించిందో ఆ వివరాలను తెలపాలన్నారు. రైతు పండించిన ప్రతీ గింజ ప్రభుత్వం సేకరిస్తుందని చెప్పారు. రీ సైక్లింగ్ చేయాలన్నారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని చెప్పారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎవరికి ఏ బాధ్యత అప్పగిస్తే ఆ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. వాస్తవాలను తెలుసుకొని ముందుకు వెళదామన్నారు. ధాన్యం సేకరణ ఒక ప్రస్టేజిగా తీసుకొని కొనుగోలు చేయాలన్నారు. జిల్లా రైతులు తడి ధాన్యాన్ని తీసుకు రాకూడదని, ధాన్యం తడిగా ఉంటే ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని రైతులను ఆయన కోరారు. ఏ ఒక్క గింజ వదిలి పెట్టమన్నారు. గ్రేడ్ ఎ ప్రమోట్ చేయాలన్నారు. బ్యాంకర్లు గ్యారంటీలు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ 17వ తేదీ నాటికి బ్యాంకలన్ని గ్యారంటీలు సిద్ధం చేసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ%ా% ధాన్యం సేకరణ ఈ నెల 17 నుండి సేకరిస్తున్నట్లు చెప్పారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. కస్టోడియన్ ఆఫీసర్లుగా సి.యస్ డీటీలను నియమిస్తామన్నారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు గొండు శంకర్, నడికుదిటి ఈశ్వరరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఆర్డీఓలు కె. సాయి ప్రత్యూష, కృష్ణ మూర్తి, డి.వెంకటేశ్వరరావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి త్రినాధ స్వామి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరి వర ప్రసాద్, లీడ్ బ్యాంక్ మేనేజర్ సూర్య కిరణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అతడు మంచివాడే అయితే

### జగన్ ఇంటి ముందు నిలబడి సెల్యూట్ చేస్తా: వర్ల రామయ్య

అమరావతి నవంబర్ 8 ఆంధ్ర ప్రగతి :
తల్లి, చెల్లిపై వల్గర్ గా పోస్టులు పెట్టిన వర్రా రవీంద్రారెడ్డి అనే సోషల్ మీడియా యాక్టివిస్ట్ అత్యంత అమాయకుడు, అతని కోసం ఎంతమంది లాయర్లనైనా పెడతానని జగన్ అనడం చాలా హాస్యాస్పదంగా ఉందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. జగన్ తల్లి, చెల్లిపై వల్గర్ గా పోస్టులు పెట్టిన వర్రా రవీంద్ర రెడ్డిని జగన్ వెనకేసుకురావడమా? అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడారు. వర్రా రవీంద్రా రెడ్డి జగన్ తల్లి, చెల్లిపై పెట్టిన పోస్టులను ఒక్కొక్కటిగా చదువుతూ జగన్ పై పలు ప్రశ్నలు సంధించారు. “జగన్ తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలపై నీతిబాహ్యమైన వ్యాఖ్యలు చేసిన వర్రా రవీంద్రారెడ్డిని జగన్ వెనకేసుకరావడం సిగ్గుచేటు. వర్రా రవీంద్రరెడ్డి మంచివాడు అని జగన్ అంటే నేను జగన్



ఇంటిముందు నిలబడి సెల్యూట్ చేయడానికి సిద్ధంగా ఉన్నాను. జగన్ తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలపై వర్రా రవీంద్రారెడ్డి పెట్టిన పోస్టులు అత్యంత అసభ్యకరంగా, జుగుప్సాకరంగా ఉన్నాయి. ఆ పోస్టులు షర్మిల గనుక చూస్తే కత్తితో నిన్ను పొడవనా? నేను పొడచుకోనా? అని జగన్ పైకి వస్తుందనడంలో సందేహం లేదు. ఇంతటి జుగుప్సాకర వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని కాపాడడానికి జగన్ కు మనసెలా ఒప్పింది? పాత్రికేయ సమావేశంలో జగన్ వర్రా రవీంద్రను మంచివాడని అనడంతో సిగ్గుకే సిగ్గనిపించేలా ఉంది. ఎవరికో పుట్టిన షర్మిలను జగన్ తన సొంత చెల్లెలా చూసుకున్నాడు అని వర్రా రవీంద్రారెడ్డి పోస్టు పెడితే జగన్ ఈ విధంగా స్పందించడం చెల్లి పట్ల ఆయనకున్న అభిప్రాయం ఎలాంటిదో తెలుస్తోంది. జగన్ గతంలో దుర్మార్గం, దురాలోచనలతో ఎదుటివారిని మానసికంగా హింసించి శునకానందం పొందేవారు. ఆ దురాలోచనే జగన్ తల్లిని, చెల్లిని తాకాయి. అసభ్యకర పోస్టులు పెట్టినవారిని కాపాడడం కోసం కోట్లాది రూపాయలు ఖర్చుచేసి జగన్ వార్ రూమ్ పెట్టడం దుర్మార్గం. తల్లిని, చెల్లిని దూషిస్తే ఊరుకునేవారిలో జగన్ ప్రథముడని తెలుస్తోంది. జగన్ తల్లి, చెల్లి గురించి బూతు పోస్టులు పెట్టిన వర్రా రవీంద్రారెడ్డిని అరెస్టు చేయాలో? వద్దో జగనే చెప్పాలి. ఈ విషయం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం. జగన్ కు ఓడిపోతేగానీ చట్టాలు, ప్రజాస్వామ్యం గురించి గుర్తుకు రావా? జగన్ మానసిక స్థితి గురించి ఏమనుకోవాలో... వైసీపీ నాయకుల విజ్ఞతకే వదిలేస్తున్నాం” అంటూ వర్ల రామయ్య పేర్కొన్నారు.

## రేపటి నుంచి తీర్పులు ఇవ్వలేనన్నది వాస్తవం!

### : వీడ్కోలు సందర్భంగా సీజేఐ చంద్రచూడ్



న్యూఢిల్లీ,నవంబర్ 8 ఆంధ్ర ప్రగతి :
రేపటి నుంచి తాను సర్వోన్నత న్యాయస్థానం నుంచి తీర్పులు ఇవ్వలేనన్నది వాస్తవం... అయితే తాను వృత్తిపరంగా మాత్రం చాలా సంతృప్తి చెందానని భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ అన్నారు. ఆయనకు సుప్రీం కోర్టు ధర్మాసనం ఈ రోజు ఘనంగా వీడ్కోలు పలికింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా చంద్రచూడ్‌కు ఈరోజు చివరి పనిదినం. ఆయన నవంబర్ 10న పదవీ విరమణ చేయనున్నారు.సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులైన విషయం తెలిసిందే. నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా సీజేఐగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ గతంలోనే వెల్లడించారు. 2025 మే 13 వరకు సంజీవ్ ఖన్నా సీజేఐగా కొనసాగుతారు.

## రఘురామ కస్టోడియల్ విచారణ వాయిదా



న్యూఢిల్లీ, నవంబర్ 8 ఆంధ్ర ప్రగతి : మాజీ ఎంపీ, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజు కస్టోడియల్ టార్చర్ కేసులో విచారణ మరోసారి వాయిదా పడింది. ఈ నెల 25న తదుపరి విచారణ చేపడతామని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ కేసులో తనను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని సీఐడీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇందుకు సంబంధించి ఏపీ ప్రభుత్వం తాజాగా కౌంటర్ దాఖలు చేసింది. ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్ తమకు గురువారమే అందిందని, రిజాయిండర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని విజయ్‌పాల్ తరపు న్యాయవాదులు కోరారు. ఈక్రమంలో రెండు వారాలు గడువు ఇస్తున్నట్లు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ మహదేవన్ ధర్మాసనం తెలిపింది. ఈ నెల 25న తుది విచారణ చేపడతామని పేర్కొంది. ఆ తర్వాత వాయిదాలు ఉండవని.. ఆరోజే అన్ని విషయాలపై నిర్ణయం ఉంటుందని స్పష్టం చేసింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 9 నవంబర్ 2024

# సిఎం చంద్రబాబున శ్రీశైలం పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు

**-ఇప్పటికే శ్రీశైలం అడవులన్నింటిని జల్లెడ పట్టిన గ్రేహౌండ్స్ మరియు స్పెషల్ పార్టీ బలగాలు.**

**-భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**

ఆంధ్రప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 08:
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 09 వ తేదీన నంద్యాల జిల్లా శ్రీశైలంలో పర్యటించనున్న సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.నంద్యాల జిల్లా ఎస్పీ ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలను స్వయంగా పర్యటించి తీసుకోవలసిన భద్రత చర్యల గురించి సంబంధిత అధికారులకు సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.ముఖ్యమంత్రి గారు శ్రీశైలం చేరుకున్నప్పటి నుండి అనగా శ్రీశైలం నందు సీ ప్లేన్ ల్యాండ్ అయ్యే ప్రదేశం (పాతాళగంగ బోటింగ్ ప్రదేశం) నుండి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దర్శించుకుని తిరిగి వెళ్లే వరకు ఎలాంటి అవాంఛనీయ





సంఘటనలు జరగకుండా సుమారు 523 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో మరియు 10 స్పెషల్ పార్టీ బృందాలు 04 గ్రేహౌండ్స్ బృందాలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలను వివిద సెక్టర్లుగా విభజించి ప్రతి సెక్టార్ కు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారిని ఆపై డి.ఎస్.పి స్థాయి అధికారులు నియమించడం జరిగింది.సిఎం పర్యటించే ప్రాంతాలలో 34 మంది బీడీ టీం ల సహాయంతో డీఎఫ్ ఎండి లు, హెచ్ ఎఫ్ ఎండి లు మరియు ఇతర పూర్తి పరికరాలతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది.

## తానా సేవలు నంద్యాల జిల్లా వ్యాప్తంగా విస్తరించాలి

**- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



ఆంధ్ర ప్రగతి రుద్రవరం నవంబర్ 08: అమెరికా దేశంలోని ఉత్తర అమెరికా తెలుగు సంఘం సేవా కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల జిల్లా వ్యాప్తంగా విస్తరించాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. శుక్రవారం ఆళ్లగడ్డ నియోజకవర్గం శిరివెళ్ల మండలం గుంప్రమానుదిన్నే మజారా రాజానగరం గ్రామంలో తానా సంఘం అధ్యక్షులు శృంగవరం నిరంజన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఎన్ ఆర్ ఐ ల సేవలు వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి ఎంతో అవసరం అన్నారు. మారుమూల గ్రామం రాజానగరంలో జన్మించి అమెరికా దేశంలోని ఉత్తర అమెరికా తెలుగు సంఘం అధ్యక్షులుగా కొనసాగుతున్న శృంగవరం నిరంజన్ ధన్యుడని, ఆయన ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా వ్యాప్తంగా తానా సేవా కార్యక్రమాలు విస్తరించాలని అందుకు ఎంపీ గా తన సంపూర్ణ సహాయ సహకారం ఉంటుందని బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. తానా అధ్యక్షులు నిరంజన్ సహకారంతో రాజానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 100 మంది విద్యార్థినులకు ఉచితంగా సైకిల్లు, 50 మంది గ్రామ మహిళలకు ఉపాధి కోసం కుట్టు మిషన్లు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఈ తానా సేవలు ఇంకా విస్తరించి నంద్యాల జిల్లాలో పేదరిక నిర్మూలనకు పాటుపడాలని ఎంపీ శబరి కోరారు. తానా అధ్యక్షులు శృంగవరం నిరంజన్ ను గ్రామస్థులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, శిరివెళ్ల మాజీ యం పి పి శ్రీకాంత్ రెడ్డి, మాజీ విఆర్వో మోహన్ రెడ్డి, నంద్యాల టీడీపీ నాయకులు నరహరి విశ్వనాథ్ రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నంద్యాల ఎంఈఓ బ్రహ్మం పై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 08:
నంద్యాల మండల విద్యాశాఖ అధికారిగా మార్చి 2017 నుండి కొనసాగుతున్న ఎంఈఓ బ్రహ్మం అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆధారాలతో పలు ఫిర్యాదులు బహుజన టీచర్స్ ఫెడరేషన్ చేసిందని వాటిపై విచారించిన అధికారులు నివేదికల సమర్పించినా కూడా నేటికీ ఆర్జేడీ కడపగా పనిచేసిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.
జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎంఈఓ బ్రహ్మం గతంలో ఎస్పీజీ మోడల్ ప్రైమరీ స్కూల్ విషయంలో చేసిన అవకతవకలు, ఎంపీయూపీఎస్ కొరటమద్ది స్కూల్ లో చేసిన అవినీతి అక్రమాలు మరియు గ్రంథాల సంస్థ అటెండర్ పోస్ట్ నియామకాల విషయంలో అభ్యర్థులు సమర్పించిన తప్పుడు విద్యార్హతలు సర్టిఫికెట్లు అన్నియు లంచాల రూపంలో డబ్బులు తీసుకొని





వాస్తవమైనవిగా ధృవీకరించడం వల్ల టి. నాగ భాస్కర్ అనే వ్యక్తికి కర్నూలు గ్రంధాల సంస్థలో అటెండర్ ఉద్యోగం ఇచ్చారు. ఈ మూడు అంశాలలో విచారణ అధికారులు నివేదిక సమర్పించిన నేటికీ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా లంచాలకు పాల్పడి ఫైళ్లను తొక్కి పెడుతు కడప ఆర్జేడీ కార్యాలయ సిబ్బంది సహకరిస్తున్నారనీ ఆరోపించారు.
కడప ఆర్జేడీ గా పని చేసిన వెంకట కృష్ణారెడ్డి పనిచేసిన మరియు కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది యొక్క విధుల నిర్వహణ బహుజన టీచర్స్ ఫెడరేషన్ చేసిన ఫిర్యాదులు ఫైల్స్ పలు అంశాలపై ఏసీబీ అధికారులు విచారణ చేపట్టినట్లయితే వారి యొక్క అవినీతి భాగోతాన్ని అక్కడే నిరూపించి చూపగలమని బహుజన టీచర్స్ ఫెడరేషన్ సవాల్ విసిరుతుందని తెలియజేశారు.
ఈరోజు ఒక బాధిత విశ్రాంత ఉపాధ్యాయులు తనకు జరిగిన అన్యాయంపై ఒక మెసేజ్ రూపంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు మరియు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గత ఏడు సంవత్సరాలుగా ఒకే చోట పనిచేస్తూ ఉద్యోగుల రక్తాన్ని పీల్చుతున్న జలగలా అవినీతిలో కూరుకపోయినా నంద్యాల ఎంఈఓ బ్రహ్మంపై మరియు కడప ఆర్జేడీ కార్యాలయంలో పనిచేసిన వెంకట కృష్ణారెడ్డి బాగోతంపై మరియు కార్యాలయ సిబ్బంది వ్యవహార శైలిపై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేసి ఏసీబీ అధికారులచే విచారణ చేయించి తగు చర్యలు తీసుకోవాలని బహుజన టీచర్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేస్తుంది.

## సిఎం సహాయనిధి చెక్కును బాధితుడికి అందించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



ఆంధ్ర ప్రగతి రుద్రవరం నవంబర్ 08: ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం యరుగుడిదిన్నే గ్రామానికి చెందిన భాధితుడు కంచర్ల కృష్ణచైతన్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. శుక్రవారం శిరివెళ్ల మండలం గుంప్రమానుదిన్నే మజారా గ్రామం రాజానగరంలో ఉత్తర అమెరికా దేశం తెలుగు సంఘం ( తానా ) అధ్యక్షులు శృంగవరం నిరంజన్ ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ రుద్రవరం మండలం యరగుడిదిన్నే గ్రామానికి చెందిన కంచర్ల కృష్ణ చైతన్య అనారోగ్యంతో భాధపడుతూ తన ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ ను కోరగా ఎంపీ లెటర్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు భాధితుడికి రూ. 2,28,700 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, ఈ రోజు భాదితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించామని, ఎంపీ గా తాను అడిగిన వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ఎంపీ బైరెడ్డి శబరి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షులు శృంగవరం నిరంజన్, శిరివెళ్ల మాజీ ఎం పి పి శ్రీకాంత్ రెడ్డి, మాజీ వి ఆర్ ఓ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఇల్లు, ఆఫీస్ ప్రారంబి ంచిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

ఆంధ్రప్రగతి నంద్యాల నవంబర్ 08:
నంద్యాల పార్లమెంట్ సభ్యురాలుగా గెలిపించుకున్న నా జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసేందుకే నంద్యాల జిల్లా కేంద్రం బొమ్మలసత్రంలో ఇల్లు, ఎంపీ కార్యాలయం సాధాసీధగా శుక్రవారం అర్చకులచే పూజలు చేసి ప్రారంభిచామని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల బొమ్మలసత్రం లో అర్చకులచే శుక్రవారం తెల్లవారుజామున ప్రత్యేక పూజలు చేసి, ఇంట్లో పాలు పొంగించి, గోవుకు పూజ చేసి ఇంట్లో కలియతిప్పి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గృహప్రవేశం, నంద్యాల పార్లమెంట్ టీడీపీ కార్యాలయంలను ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ జిల్లా కేంద్రం, పార్లమెంట్ కేంద్రం అయిన నంద్యాల పట్టణంలో ఇల్లు, ఆఫీస్ తీసుకొని జిల్లా ప్రజలకు సేవ చేస్తా అన్నారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరహరి విశ్వనాథ్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, వీరసింహరెడ్డి, గోరుకల్లు ఎరుకలయ్య, మద్దూరు గ్రామ సర్పంచ్ జి. ప్రదీప్ రెడ్డి, గణపం పుల్లారెడ్డి, కోడూరు సంజీవరెడ్డి, బొమ్మిరెడ్డి, డాక్టర్ ఎం. రామిరెడ్డి, అజయ్, గోపాల్ యాదవ్, పుసులూరు మాజీ సర్పంచ్, సతీష్ కుమార్, కానాల గురునాద్ రెడ్డి తదితరులు ఎంపీ శబరి గృహప్రవేశంలో పాల్గొన్నారు.

# ఈనెల 13న జిల్లాస్థాయి సబ్ జూనియర్ టోర్నమెంట్ పోటీలు

**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 08:** జిల్లాస్థాయి సబ్ జూనియర్ సెటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఈ నెల 13 వ తేదీ రామకృష్ణ పీజీ కాలేజీ నందు గల కాశిరెడ్డి నాయన ఇన్డోర్ స్టేడియం నందు నిర్వహించడం జరుగుతుంది . కాబట్టి సెటిల్ క్రీడాకారులు , సెటిల్ కోచ్ మరియు పాటశాల కరెస్పోండెంట్స్ అందరూ కూడా విద్యార్థులను ప్రోశ్చహించి ఈ ఈవెంట్లో పార్టిసిపేట్ చేయవాల్సిందిగా కోరుతున్నాము. ఇందులో అండర్ 13, అండర్ 15 ఏజ్ గ్రూప్ కి సంభందించి బాల బాలికల కి వేరు వేరుగా కాంపిటీషన్ నిర్విహించడం జరుగుతుంది. ఎవరైతే పార్టిసిపేట్ ఉన్నారో ఆ కేటగిరి కి చెందిన విద్యార్థులు మే ఆధార్ కార్డ్స్ తో రిజిస్ట్రేషన్ చేసుకోవలసింది గా కోరుతున్నాము .




రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి రెండు నంబర్స్ ఇవ్వడం జరిగింది నాగార్జున 8985829434 సాయ్ 9700802189 ఈ రెండు నెంబర్ లను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవాల్సిందిగా కోరుతున్నాము. ఈ సందర్భంగా డాక్టర్ రాంకృష్ణారెడ్డి మాట్లాడుతూ క్రీడభారతి స్థాపించినప్పటినుంచి అనేక రకాల ఈవెంట్స్ ఆర్గనైజే చేస్తూ అన్ని గేమ్స్ ని ప్రోమోట్ చేస్తూ నంద్యాల ప్రాంతంలో మంచి క్రీడాకారులను తయారుచేయడం క్రీడభారతి యొక్క ముఖ్య ఉద్దేశ్యం అందులో భాగంగా బాలల దినోశ్చవానికి పురస్కరించుకొని నవంబర్ 13 వ రోజు రామకృష్ణ పీజీ కాలేజీ నందు గల కాశిరెడ్డి నాయన ఇన్డోర్ స్టేడియం లో ఈ ఈవెంట్ సెటిల్ టోర్నమెంట్ అండర్13, అండర్15. కాబట్టి పిల్లలకి మంచి ప్రాక్టీస్ కి అవకాశం ఉంది. ఇన్డోర్ స్టేడియం లో చక్కని సౌకర్యాలు ఉన్నాయి కాబట్టి మీ పిల్లలందరిని రిజిస్ట్రేషన్ చేయించమని కోరుతున్నాము. ఈ కార్యక్రమం లో క్రీడాభిరతి ట్రెజరర్ రమేష్ మరియు జాయింట్ సెక్రెటరీ రామసుబ్బారెడ్డి పాల్గోన్నారు.

# వైసిపి సోసియల్ మీడియా వారికన్నా పశువులు నయం

**-మహిళల జోలికి వస్తే తాట తీస్తా అన్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు సంఘీభావం తెలుపుదాం.**

**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 08:
రాష్ట్రంలో వైసీపీ సోసియల్ మీడియా వారి ఆరాచకాలకు అడ్డు అదుపులేకుండా ఉందని, వారికన్నా పశువులు ఎంతో నయమని, మహిళల జోలికి వస్తే తాట తీస్తా అన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సంఘీభావం తెలుపుదామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ బైరెడ్డి శబరి ఇంట్లో విలేకరులతో మాట్లాడుతూ అధికారం పోయిందన్న అక్కసుతో వైసీపీ నాయకులు, వారి సోసియల్ మీడియా ద్వారా టీడీపీ, జనసేన మహిళలపై అసభ్యకరంగా, మహిళలను కించపరుస్తూ పోస్టింగ్స్ పెట్టడం చాలా భాధేస్తుందని, అసలు వీళ్ళు మనుషులేనా అన్న సందేహం కలుగుతుందన్నారు. రాష్ట్ర హోం మంత్రి అనిత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూతుళ్ళపై కూడా వైసీపీ



సోసియల్ మీడియాలో అసభ్యకర పోస్టింగ్స్ పెట్టడం వారి ఆరాచక నైజం తెలియజేస్తుందని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా కఠినంగా వ్యవహారిస్తూ కేసులు నమోదు చేసి వైసీపీ సోసియల్ మీడియా వారిని జైల్లో పడుతున్నారని, వారిలో మార్పు రాకుంటే ఇంకా కఠినంగా చర్యలు తీసుకోక తప్పదన్నారు. నంద్యాల జిల్లాలో మహిళల జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆమె హెచ్చరించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు అందని ద్రాక్షలా మారిన వైద్య సేవలు

**-డాక్టర్లు స్థానికంగా ఉండాలి. -నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తూ దూర ప్రాంతాల నుండి అప్ అండ్ డౌన్ చేస్తున్నటువంటి డాక్టర్లను బదిలీలు చేయాలి.**

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 08:
ఈ సందర్భంగా స్థానిక నంద్యాల సిపిఐ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఉన్నటువంటి జిల్లా సరోజన వైద్య కళాశాలగా మారినప్పటి నుండి పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందరిని ద్రాక్షల మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లా కేంద్రం అయినప్పటి నుండి కూడా ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ల కొరత సిబ్బంది కొరత పరికరాల కొరత ఎప్పుడూ ఉంటూనే ఉంటుందని వారన్నారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్నటువంటి డాక్టర్లు ఎవరు కూడా స్థానికంగా ఉండడం లేదని సుదూర ప్రాంతాల నుండి ఉదయం 12 గంటలకు వచ్చి సాయంత్రం మూడు గంటలకే వెళ్లిపోతున్నారని వైద్యం అందించకుండా కాలయాపన చేస్తున్నారని కేవలం జీతాల కోసమే పనిచేస్తున్నారని వారు తెలిపారు. ప్రభుత్వ ఆస్పటల్ సూపర్డెంట్ కూడా రెగ్యులర్గా ఒక్కరు కూడా ఉండడం లేదని ఒకసారి ఇంచార్జి సూపర్డెంట్ ఒకసారి రెగ్యులర్ సూపర్డెంట్ ఇలా సూపర్డెంట్ యొక్క పనితీరు బాగాలేదని సూపర్డెంట్ డాక్టర్లపై పర్యవేక్షణ సిబ్బందిపై పర్యవేక్షణ ప్రజలకు ఏ





విధంగా వైద్యం అందిస్తున్నారని అనేటువంటి బాధ్యతలు లేనటువంటి సూపర్డెంట్ నియమించడం చాలా బాధాకరమని వారు తెలిపారు. కావున మన నంద్యాల జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్ లో పేద ప్రజలకు అందునటువంటి ప్రభుత్వ వైద్యాన్ని అందే విధంగా చూడాలని హాస్పిటల్ లో పెండింగ్లో ఉన్నటువంటి పోస్ట్ అన్నిటిని భర్తీ చేయాలని డాక్టర్లు స్థానికంగా ఉండేలా చూడాలని అవసరమైనటువంటి పరికరాలు అన్నింటిని కూడా అందుబాటులో ఉంచాలని ఆ వైపున అధికారులు చర్యలు తీసుకోవాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యాలయంలో జిల్లా సహాయ కార్యదర్శి రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్,నాయకులు శేఖర్, అరుణ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల అనస్థీషియా వైద్యుల సంఘం నూతన కార్యవర్గం

## -అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ రవి కృష్ణ , డాక్టర్ మధుసూదన్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 08:

భారతీయ అనస్థీషియా వైద్యుల జాతీయ సంఘానికి అనుబంధంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘంలో భాగంగా అనస్థీషియా వైద్యుల సంఘం నంద్యాల శాఖ నూతన కార్యవర్గాన్ని స్థానిక బాలాజీ కాంప్లెక్స్ లోని కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా నంద్యాలలో మూడు దశాబ్దాలకు పైగా అనస్థీషియా సేవలు అందిస్తున్న డాక్టర్ జి.రవి కృష్ణ, రెండు దశాబ్దాలకు పైగా అనస్థీషియా సేవలు అందిస్తున్న డాక్టర్ కాతా మధుసూదన రెడ్డి కార్యదర్శిగా,రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధిగా డాక్టర్ డి.నాగరాజా రెడ్డి, కోశాధికారిగా డాక్టర్ టి.నాగరాజు, ఉపాధ్యక్షులుగా డాక్టర్ వి.శేష ఫణి ,డాక్టర్. డి.మాధవి, సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్. ఆర్. మల్లీశ్వరి, డాక్టర్ ఎస్. మహబూబ్ బాషా,వైజ్ఞానిక కార్యక్రమాల సమన్వయకర్తగా డాక్టర్ కె.సంపత్ కుమార్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రేచల్ ప్రియాంక, డాక్టర్ శ్రీ లక్ష్మి, డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ చెన్నకేశవ, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ అనూష, డాక్టర్ కవిత, డాక్టర్ రవితేజ, డాక్టర్ శ్రీధర్ రెడ్డి డాక్టర్ ప్రదీప్ లతో నూతన కమిటీ ఏర్పడింది.





ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ శస్త్ర చికిత్సలలో అనస్థీషియా వైద్యుల పాత్ర చాలా కీలకమని, అనస్థీషియా రంగంలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు, పరిశోధనలు అత్యంత క్లిష్టమైనటువంటి శస్త్ర చికిత్సలు చేయడానికి దోహదం చేశాయన్నారు. అంతేకాకుండా అనస్థీషియా వైద్యులు ఐసీయూ లలో అత్యవసర చికిత్స అందించడంలో ప్రధాన పాత్ర వహిస్తున్నారని తెలిపారు.

నంద్యాల అనస్థీషియా వైద్యుల సంఘం తరపున అన్ని వర్గాల ప్రజలకు, విద్యార్థులకు బేసిక్ లైఫ్ సపోర్ట్ అంటే అకస్మాత్తుగా రోగి గృహ తప్పడం, గుండె, ఊపిరి ఆగిపోయిన సమయాలలో సత్వర చర్యలపై సి. పి. ఆర్.( గుండె, ఊపిరి తిరిగి పనిచేసేలా చేపట్టే చర్యలు) శిక్షణా తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి పౌరునికి ఈ శిక్షణ అవసరమన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అనుమతి లభిస్తే 2026వ సంవత్సరంలో నంద్యాలలో రాష్ట్రస్థాయి అనస్థీషియా వైద్యుల సదస్సు నిర్వహిస్తామని అన్నారు.

# ఎన్ఎస్ఆర్ ప్లాటినమ్ సల్ట్ హెూటల్ ను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఎంపీ బైరెడ్డి శబరి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 08:

నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఆర్ ప్లాటినమ్ సల్ట్స్ హెూటల్ అధినేత నిచ్చెనమెట్ల సుబ్బరామయ్య , కాకుమని కృష్ణ ఆదిత్య , కాకుమని నాగరిక ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని నాయుడు కుండ బిర్యాని పైన ఏర్పాటుచేసిన ఎన్ఎస్ఆర్ ప్లాటినమ్ సల్ట్స్ హెూటల్ ను ప్రారంభించడం జరిగింది.

# విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం.!

## -శాస్త్రీయ విద్యా సాధనకై పోరాడండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 08:



శాస్త్రీయ విద్య సాధనకై, సమసమాజ స్థాపనే ధ్యేయంగా, ఆధిపత్య, అనువాద, విద్యకాషాయికరణను వ్యతిరేకించాలని విద్యార్థి అమరవీరుల వర్ధంతి సభను నంద్యాల పట్టణంలో భవన విజయం జూనియర్ కళాశాలలో పిడిఎస్యు పట్టణ నాయకులు గోపాల్ అధ్యక్షత జరిగింది.ఈ సభకు పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు షైక్ షాహీద్, జిల్లా నాయకులు పి. మధు కిరణ్ మాట్లాడుతూ విద్యాలయాల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించుటకై, సమాజంలో ఉన్న అసమానతలు తొలగిపోవాలని, సమ సమాజ స్థాపనకై అసువులు బాసిన విద్యార్థి అమరవీరులు కామ్రేడ్ జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి,చేరాలు, కోలాశంకర్ అని కొనియాడారు. ఉస్మానియా యూనివర్సిటీలో ప్రగతిశీల విద్యార్థి సంఘాన్ని ఏర్పాటు చేసిన కామ్రేడ్ జార్జిరెడ్డి మరణానంతరం జార్జిరెడ్డి వారసులుగా, స్థాపకుడు జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ అని తెలిపారు. విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో ప్రైవేటు,కార్పొరేట్ విద్యా వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దోపిడి, పీడన లేని సమాజానికై, కుల,మత,లింగ భేదాలు లేని సమాజానికై ఉద్యమించాలన్నారు. విద్య, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్సిటీలో, వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారంగా కావాలంటే పోరాటమే మార్గమన్నారు. స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్స్, ఫెలోషిప్స్ రావాలంటే అమరవీరుల స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులువేణు,మధు,హరి,వంశీ,కృష్ణ తో పాటు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలి


## -నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 08:

నంద్యాల టౌన్ 14 వార్డు సుద్దుల పేటలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కార్యకర్తల బాగే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని, ఇందుకోసం జీవితా బీమాతో కూడిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని వెల్లడించారు. పార్టీ సభ్యత్వం కేవలం రూ.100. లేనని, ఈ సభ్యత్వంపై రూ.5 లక్షల వరకు బీమా సదుపాయం కల్పిస్తున్నారని తెలిపారు. ప్రమాదవశాత్తూ ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ తో పాటు మట్టి ఖర్చుల కోసం మరో రూ.10 వేలు





ఇవ్వనున్నట్లు ఫిరోజ్ తెలిపారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలియచేసారు. తెదేపా సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. సభ్యత్వ నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి కుటుంబ సభ్యులకు, బంధువులకు సభ్యత్వం చేయించాలని. భవిష్యత్ లో కార్యకర్తలకు, నాయకులకు ఏవైనా పదవులు రావాలన్నా.. కచ్చితంగా సభ్యత్వ నమోదు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. వైసీపీ ఐదేళ్లలో చేయని అభివృద్ధిని ఐదు నెలల్లోనే చేసి చూపాం మని రాష్ట్రవ్యాప్తంగా ఒక పక్క సంక్షేమం తో పాటు అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందిని ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఖలీల్ , జండక్క , సుధాకర్ , సాయిరాం , గఫార్ , ఇసుక చాంద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా కు అంతరాయం



ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 08: మహానంది మండలంలోని వివిధ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా కు శనివారం అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. తిమ్మాపురం, బుక్కాపురం, గాజులపల్లె సబ్ స్టేషన్ పరిధిలో 33 కెవి మెయింటినెన్స్ కారణంగా విద్యుత్తును శనివారం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు అందించే త్రీ ఫేస్ విద్యుత్తును శుక్రవారం 12 గంటల నుండి శనివారం ఉదయం 9 గంటల వరకు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. మహానంది క్షేత్రానికి మాత్రం కార్తీక మాసం సందర్భంగా విద్యుత్ సరఫరాలో ఎలాంటి మార్పులు ఉండవన్నారు. బొల్లవరం సీతారామపురం ,మసీదుపురం గ్రామాలకు సంబంధించి విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా యధావిధిగా కొనసాగుతుందన్నారు. దీనికి కారణం నంద్యాల విద్యుత్ సబ్టేషన్ ల పరిధిలో ఉండటంవల్ల ఆ గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండదన్నారు.

# ప్రజల సమస్యలపై ప్రజా పోరు పోస్టర్ ఆవిష్కరణ: సిపిఎం

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 08:

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్) సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎన్జీవోస్ కాలనీ పార్టీ ఆఫీస్ నందు ప్రజా పోరు పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తోట మద్దులు, పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కేఎండి గౌస్,డి లక్ష్మణ్,వెంకట లింగం పాల్గొన్నారు. ప్రజా పోరు పోస్టర్ ఆవిష్కరణను ఉద్దేశించి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఒక మాట అధికారంలోకి వచ్చాక ఒక మాట మాట్లాడుతుంది అందుకే సిపిఎం పార్టీగా ప్రజల సమస్యలపై నవంబర్ 8 నుంచి 14వ తేదీ వరకు ప్రజా పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు మేం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలే పెంచము అని అన్నారు కానీ ఇప్పుడు 18 వేల కోట్ల రూపాయలు ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపుతున్నాడు, దీనికి సమాధానం చెప్పాల చంద్రబాబు నాయుడు ఇది మాట తప్పడం కాదా అని ప్రశ్నించారు. అలాగే ఉచిత ఇసుకను అమలు చేస్తానని చెప్పినాడు అధికారంలోకొచ్చి ఐదు నెలలు అవుతున్న రాష్ట్రంలో ఎక్కడ కూడా ఉచిత ఇసుక పథకం అమలు జరగడం లేదు,అలాగే మేము




అధికారంలోకి వస్తే నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తామన్నారు ఇది ఇంతవరకు అమలు జరగడం లేదు, అదేవిధంగా ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు ఇది ఇంతవరకు అమలు కాలేదు, నిరుద్యోగ భృతి ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు ఈరోజు నిరుద్యోగ భృతి గురించి మాట్లాడే దాఖలు ఎక్కడ కనబడడం లేదు,అలాగే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపుతామన్నారు దీని గురించి కూడా మాట్లాడడం లేదు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా మహిళల పైన మైనార్టీల పైన, దళితుల పైన,చిన్నారుల పైన అత్యాచారాలు జరుగుతున్నాయి వీటిని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అని వారన్నారు పోలవరం ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తామో చెప్పడం లేదు పోలవరం నిర్వాసితులకు పరిహారం ఇస్తామన్నారు దీని గురించి కూడా మాట్లాడడం లేదు అదేవిధంగా రాజ్యాంగ వ్యతిరేక జెమిలి ఎన్నికలకు టిడిపి ప్రభుత్వం కూటమి వత్తాసు పలుకుతుంది, ఇన్ని సమస్యలు రాష్ట్రంలో ఉన్నాయి సమస్యల తో ప్రజలు అనేక రకాలు ఇబ్బందులు పడుతుంటే ప్రతిపక్షంలో ఉన్న జగన్ ప్రభుత్వం చూస్తూ ఊరుకుంది, అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం ప్రజల సమస్యలను పక్కనపెట్టి ప్రజల పైన పన్నులు ఎట్లా వేయాలా, ప్రజల నుండి ఎలా దోచుకోవాలా అని ఆలోచిస్తుంది అందుకే సిపిఎం పార్టీగా ప్రజల సమస్యలను మా యొక్క సమస్యలుగా గుర్తించి ఈరోజు ప్రజా పోరుకు సిద్ధం అవుతున్నాము, ఈ యొక్క కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని అదేవిధంగా కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాకు ప్రజలందరూ పాల్గొనాలనివారు మాట్లాడారు.

# ఏలూరు పోలీసులకు చంద్రబాబు అభినందన

ఏలూరు, నవంబర్ 8 ఆంధ్ర ప్రగతి :

దొంగలించిన 251 ద్విచక్రవాహనాలను ఏలూరు పోలీసులు స్వాధీనం చేసుకుని, 25 మంది అనుమానితులను అరెస్టు చేయటం సంతోషకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియడారు. ఈ కేసులను ఛేదించి బాధిత కుటుంబాలకు ఉపశమనం కలిగించడానికి సరికొత్త సాంకేతికతను ఉపయోగించడం హర్షణీయమన్నారు. సత్వర చర్యలతో ప్రజలకు సేవ చేసిన ఏలూరు పోలీసులను చంద్రబాబు అభినందించారు. నీలి అలివేణి అనే మహిళ తన తలసేమియా బాధిత కుమార్తెను ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఉపయోగించిన స్కూటర్ గతంలో చోరీకి గురైంది. బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకొని తిరిగి అప్పగిస్తున్నప్పుడు ఆమె భావోద్వేగాలు కదిలించాయని చంద్రబాబు అన్నారు. ఈ మేరకు ఏపీ పోలీసు శాఖ 'ఎక్స్'లో పోస్టు చేసిన వీడియోను చంద్రబాబు రీట్వీట్ చేశారు. రోజువారీ రవాణా, జీవనోపాధికి వాడే వాహనాలు చోరీకి గురైతే ఆయా కుటుంబాలు తీవ్ర ఆవేదనకు గురవుతాయన్నారు.

# ఆంధ్రా-తెలంగాణ బోర్డర్ లో వర్రా రవీంద్రారెడ్డిని పట్టుకున్న పోలీసులు

**ఇటీవల అదుపులోకి తీసుకుని నోటీసులు ఇచ్చి వదిలేసిన పోలీసులు**

**మరో కేసులో అరెస్ట్ చేసేందుకు వెళ్లగా... పరారీ**

**మహబూబ్ నగర్ పరిసరాల్లో పోలీసులకు చిక్కిన రవీంద్రారెడ్డి**

అమరావతి నవంబర్ 8 ఆంధ్ర ప్రగతి :

వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డి ఎట్టకేలకు పోలీసులకు పట్టుబడ్డాడు. అతడిని నేడు ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులో పోలీసులు



అదుపులోకి తీసుకున్నారు. గతంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, అనితలపై అసభ్యకరంగా పోస్టులు పెట్టినట్టు వర్రా రవీంద్రారెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఇటీవలే వర్రా రవీంద్రారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని 41ఏ నోటీసులు ఇచ్చి వదిలేశారు. అనంతరం, మరో కేసులో అరెస్ట్ చేసేందుకు కడప పోలీసులు అతడి ఇంటికి వెళ్లగా... అప్పటికే పరారైనట్టు గుర్తించారు. దాంతో, గత కొన్నిరోజులుగా వర్రా రవీంద్రారెడ్డి కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. మహబూబ్ నగర్ పరిసర ప్రాంతాల్లో రవీంద్రారెడ్డి పోలీసులకు చిక్కాడు. వర్రా రవీంద్రారెడ్డి గతంలో విజయమ్మ, షర్మిలపైనా అసభ్యకర పోస్టులు పెట్టినట్టు తెలుస్తోంది. కడప, రాజంపేట, మంగళగిరి పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.

# గిరిజనుల కోసం పరిష్కార వేదిక

నెల్లూరు,నవంబర్ 8 ఆంధ్ర ప్రగతి : నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని 39 వేల మంది గిరిజనుల కోసం పరిష్కార వేదిక ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. గిరిజనుల్లో చాలా మందికి ఆధార్, రేషన్‌కార్డులు లేవని, సుమారు 90శాతం మంది నిరక్షరాస్యులు ఉన్నారని చెప్పారు. పింఛన్ సమస్యలు కూడా ఉన్నాయని చెప్పిన ఆయన.. వీటన్నింటినీ పరిష్కరించేందుకే ఓ వేదికను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గిరిజనుల దుర్భర జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. జిల్లా అధికారులంతా గిరిజనుల సమస్యలను పరిష్కరిస్తున్నారు. గిరిజనుల విషయంలో ఎవరూ నిర్లక్ష్యం వహించకూడదు. 90 శాతం కేంద్ర పథకాలను గిరిజనులకు అందకుండా గత ప్రభుత్వం ఆపేసింది. వాటిని సర్వేపల్లి గిరిజనులకు చేరవేస్తాము. గత ఐదేళ్ల పాటు నిర్లక్ష్యానికి గురైన గిరిపుత్రులను ఆదుకుంటాం. ప్రతి అధికారి గిరిజనుల విషయంలో నిర్లక్ష్యం వహించరాదు. స్థానికులకు లోన్లు మంజూరు చేస్తాం. పాఠశాలలను అభివృద్ధి చేస్తాం' అని సోమిరెడ్డి తెలిపారు.